




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 10, డిసెంబర్ 2023


# రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ 10 లక్షలకు పెంపు

- పేదలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి
- మహిళలకు ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్) -** రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షలకు పెంచడం వల్ల పేదలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ 10 లక్షలకు పెంపు, రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ 5లక్షల నుండి రూ 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. శనివారం నుండి అమల్లోకి వస్తుందని చెప్పారు. ఈ పథకం అమలు వల్ల నిరుపేద వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు.మన జిల్లాలో 9 ప్రభుత్వ, 4 ప్రైవేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి జిల్లాలో 2,93,806 మంది అర్హులున్నారని చెప్పారు. జిల్లాలో 5 ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. అనంతరం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా మిగతా 2 లో....




## జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం

- జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కంచర్ల
- అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలి



2 లో..

# జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి చిత్తశుద్దితో పనిచేస్తానని జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన కంచర్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో సిఈఓ విద్యాలత కంచర్లచే బాధ్యతలు తీసుకున్నట్లుగా ఫైల్స్‌పై సంతకం చేయించారు. ఈ సందర్బంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ పూర్తి గిరిజన గ్రామాలతో కూడిన జిల్లాలోని పట్టణాలతో సహా గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కోరం కనకయ్య జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న తాను జిల్లా పరిషత్ చైర్మన్ బాధ్యతలు చేపట్టానన్నారు. 2006 సంవత్సరమునకు ముందు కాంగ్రెస్ పార్టీ అభివృద్ది కోసం ఎంతగానో కృషి చేశానన్నారు. అదే సమయంలో కొత్తగూడెం సొసైటి చైర్మన్‌గా ఎన్నికయ్యానన్నారు. ఆ సమయంలో సొసైటి ద్వారా అనేక మంది రైతులకు సకాలంలో రుణాలు అందించడం జరిగిందని తనకు సొసైటి డైరెక్టర్లు అందరు పూర్తిస్థాయిలో సహకరించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా తాను చేపట్టనున్న అభివృద్ది కార్యక్రమాలకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అదేవిధంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానన్నారు. ఈ సందర్బంగా గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు పాటుపడతానన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించిన అనంతరం ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ సాధన కోసం తనవంతు కర్తవ్యంగా ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతూ ప్రజలను ఉద్యమాల వైపు నడిపించానన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీకి బదులుగా బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భావించినప్పటికి అదేపార్టీలో కొనసాగుతూ మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచన మేరకు జిల్లా అభివృద్ధికి కృషి చేశానన్నారు. అదేస్పూర్తితో జిల్లా పరిషత్ చైర్మన్‌గా మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ది కార్యక్రమాలను వేగవంతం చేస్తానన్నారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ సిఈఓ విద్యాలత, డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి, అధికారులు, ఉద్యోగులు అభినందించారు. అలాగే పలువురు జెడ్‌పిటిసిలు, కార్యకర్తలు, నాయకులు పుష్పగుచ్చాలను అందించి పట్టుశాలువాలతో సత్కరించారు. అంతేకాకుండా పాత్రికేయులు సైతం పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు.



## రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ 10 లక్షలకు పెంపు



జీరో రుసుముతో అందచేసిన మహాలక్ష్మి టికెట్ ఆర్టీసీ అధికారులు కలెక్టర్ కు అందచేశారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మాతా శిశు ఆరోగ్య కేంద్రం నుండి పల్లె వెలుగు బస్సులో కొత్తగూడెం బస్‌స్టాండ్ వరకు ప్రయాణించారు. నేటి నుండి విద్యార్థులు, మహిళలు, మహిళా ఉద్యోగులు, ట్రాన్స్ జండర్స్ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులల్లో మన రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఉచిత రవాణాకు ఏదేని గుర్తింపు కార్డును ప్రయాణంలో ఆర్టీసీ సిబ్బందికి చూపించాలని చెప్పారు. ఉచిత రవాణా సౌకర్యం ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాల కర పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా శిరీష, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా కుమారస్వామి, ఆర్టీసీ డివిఎం భవాని ప్రసాద్, డిఎం వివి రావు, కౌన్సిలర్లు జమలయ్య, రూపా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలసిన మండల కాంగ్రెస్ నాయకులు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - పాలేరు నియోజకవర్గంలో ప్రత్యర్థి పై భారీ మెజారిటీతో గెలిచిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపి శాస్త్రి ) చిన్నంశెట్టి చిట్టిబాబు,చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, జట్టి వెంకటేశ్వరరావు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు లు శనివారం మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లో కలిసారు. శాలువాలతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలో మంత్రి వర్యులు శ్రీనివాసరెడ్డి అభిమానుల యోగక్షేమాలు అడిగినట్లు సమాచారం.

## నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐటియూసి

### -సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి నూతన శాసనసభ్యులకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి తరపున నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఏఐటియూసి ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాలలో కాంట్రాక్టు కార్మికుల సమావేశాలను నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల కోరుకున్నట్టుగా నిరంకుశ ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజల ఆకాంక్షల మేరకు మంచి పరిపాలన అందించాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 25వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపుదల, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు బావలను ప్రారంభించాలని కోరారు. భవిష్యత్తులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచిన కూనంనేని సాంబశివరావు సహకారంతో ఏఐటియూసి కృషి చేస్తుందని తెలిపారు.కూనంనేని గెలుపులో భాగస్వాములైన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే నరసింహారావు, వినోద, అనసూర్య, లక్ష్మి, శాంత, వెంకటస్వామి, వినోద్, విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### -భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు ముందుగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి భారీ కేకును కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక మండల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ భోజ్య నాయక్, ఉప్పతల ఏడుకొండలు, మండల అధ్యక్షుడు దారం గోవింద రెడ్డి, సారేపల్లి శేఖర్, గాదె శివ



ప్రసాద్, నల్లమోతు రమణ, కేసబొయిన నర్సింహరావు, అంతటి రామకృష్ణ, ఎస్కే అన్వర్, సర్పంచులు పద్దం వినోద్, బానోత్ కుమారి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, సంకా శంకర్, బడుగు శంకర్, మెకానిక్ చారి, బొర్రా సురేష్, చాపలమడుగు ప్రసాద్, లక్ష్మణ్, ఫజల్ బక్స్, బుంగ శ్రీను, ఇమ్రాన్, వశీం, చంటి, రాందాస్, కృష్ణంరాజు, మనోహర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**-తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతారు..**

**-కాంగ్రెస్ నాయకులు**



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసిఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకమైన, ప్రజా వ్యతిరేక పాలన అందించిందన ప్రభుత్వాన్ని కూల్చివేసి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్న ఆనందం రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రజా పాలన ప్రతి సామాన్యుడికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్. శంకర్ నాయక్,గిద్ద పరంజ్యోతి,,శివకుమార్, తోట దేవి ప్రసన్న, పెద్ద బాబు,చీకటి కార్తీక్,పూనమ్ శ్రీను,గౌస్ పాషా,ఆయుబ్ ఖాన్, కనకరాజు,ఖామర్, లక్ష్మణ్ అగర్వాల్, సత్యనారాయణ రెడ్డి, వనమ రాము, రాము, సంపత్, వెంకటేష్, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లకు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి నేడు ప్రమాణస్వీకారం చేయనున్న కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లో వారిని కలసి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు శుభాకాంక్షలు**



వైరా నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించి రికార్డ్ సృష్టించి కాంగ్రెస్ జెండా ఎగరేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరా శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న శుభ సందర్భమున హైదరాబాద్ లో కలసి వారికి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, రోళ్లగడ్డ సర్పంచ్ అజ్మీరా మోహన్, మండల నాయకులు ఈసం పాపారావు, దార అశోక్, వాంకుడోత్ రమేష్, కుంజ కృష్ణ, సనప సీతారాములు,ఈసం సమ్మయ్య, షేక్ ఇస్రార్, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బొబ్బిలి పవన్ కళ్యాణ్, షేక్ ఖాసీం, రవి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్న్యూస్) – పట్టణపరిధిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. పదేళ్ల కాలంగా తెలంగాణ ప్రజలు బాధలు పడుతున్నారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన తెలంగాణ ప్రధాత మన తెలంగాణ తల్లి సోనియాగాంధీ పేరు తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షర లిఖితమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, పినపాక ఎల్‌డిఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, ఎన్ఎస్‌యుఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, కొత్తగూడెం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దావూద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు షబానా, సాయి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, లక్ష్మణ్, కొంటె శ్రీను, పెగడ బిక్షపతి, సాంగు యాలాద్రి, జమ్మల రాజశేఖర్, ఏర్పుల సురేష్, గాండ్ల సురేష్, నరసింహ, యువజన నాయకులు, అరుణ్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండకు టీఎస్ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చంద్రుగొండ మండలానికి గతంలో కానీ, నేడు బస్సు సౌకర్యం లేదని నిత్యం పొందలాదిమంది ప్రజలు హాస్పటల్, బ్యాంకింగ్, ఇతర వ్యక్తిగత పనుల మీద నిత్యం వందలాదిమంది ప్రజలు ప్రయాణం చేయడం జరుగుతుందని సిపిఎం మండల కమిటీ పేర్కొంది. టీ ఎస్ ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బస్ సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం డిపో మేనేజర్ కి శనివారం వినతి పత్రం అందించడం జరిగింది. ప్రధానంగా ములకలపల్లి, అన్నపరెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మీదుగా ఖమ్మం వెళ్లడానికి, అదేవిధంగా కొత్తగూడెం, చంద్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్ మీదుగా కొత్తగూడెంకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, చంద్రుగొండ సీపీఎం మండల కమిటీ సభ్యులు రాయి. రాజా, పార్టీ మండల నాయకులు ఎస్.కె నాగుల్ మీరా, జల్లిపల్లి. రాము తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**- తెలంగాణ తల్లి సోనియా గాంధీ**

**-టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్**



చర్ల,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామని ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం అని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిటిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ఇందుల బుచ్చిబాబు, ఎంపీటీసీ మడకం పద్మజ, ఎర్రింకి ఉదయ ప్రభాకర్ రావు, కొండేపూడి భాస్కరరావు, కారంపొడి సాల్మన్ రాజ్, సుందరి, సురేష్, విజయ్ నాయుడు, రుంజ రాజా, చినిగిరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)– పిసీసీ మాజీ అధ్యక్షులు వి. హెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను హైదరాబాద్ గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు హాజరైన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి78 కిలోల కేక్‌ను పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావుతో కట్ చేయించారు. సోనియా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి యావత్ రాష్ట్రం రుణపడి ఉంటుందని, సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు,సుజాత నగర్ మండల మైనారిటీ సెల్ చైర్మన్ అజ్మత్ పాషా,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పూరేటి నరేష్ బానోత్ కోటేష్ నాయక్ ఎస్కే రషీద్ బండి సాయి చిన్నారి రాజు వెంకటేష్ నవీన్ జావిద్ బాబు షన్ను శకు నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు,పాల్గొన్నారు.



# తెలంగాణా ప్రజల ఆరాధ్య దైవం సోనియా గాంధీ

**- డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

**-పాల్వంచలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ప్రత్యేక తెలంగాణా ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం అని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పాల్వంచ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పాల్వంచ లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు , బాణ సంచా పేల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గతంలో యూపిఏ సర్కార్ పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ, ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్నపటికీ, పదవీ దాహం లేకుండా పదవిని త్యజించిన ఆదర్శ మహిళ సోనియా అని కొనియాడారు. సోనియా నేతృత్వంలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, భద్ది కిషోర్, కొండెం వెంకన్న, చీకటి కార్తీక్, కందుకూరి రాము, పిట్టల రాము, బట్టు మురళి, హెచ్. మధు, బాధర్ల జోషి, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, ధార చిరంజీవి, వజ్జల రాము, శిరసాని రమణ, నవభారత కోటి, కొమ్మరజు విజయ్, ఉపేందర్, పులి సత్యనారాయణ, పాబోలు నాగేశ్వరరావు, గోపి, వి.రాంబాబు, గంధం సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, కొండలరావు, స్వాతి రెడ్డి, మల్లేశ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు...

**-4 కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సోనియా గాంధీ**

**-ఎంపీటీసీ కమటం...**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన సోనియాగాంధీ 78 వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమటం నరేష్ మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగఫలితం ఆత్మబలిదానాలు, అలుపెరుగని పోరాటాలు సకలజనుల సర్వపోరాట ప్రతిమకు దక్కిన ప్రతిఫలమే తెలంగాణా రాష్ట్రం అలాంటి త్యాగాల తెలంగాణా ఏర్పాటుకు శ్రీకారంచుట్టిన తల్లి సోనియమ్మ అని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ మహిళా మణులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకంలో భాగంగా సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రవేశపెడుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ మహిళలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.




# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రమైన టేకులపల్లి లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సదర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియని, అరవై ఏండ్ల నిరీక్షణకు తెర దించుతూ, నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప వ్యక్తి సోనియమ్మ అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఎస్.సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య, ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్యా చంద్రకళ, బోడ సరిత, మూడ్ సంజయ్, ఈది గణేష్, యూత్ కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మూడ్ గణేష్ చౌహన్, పుణ్య నాయక్, భూక్య రవీందర్ సింగ్, బోడ మంగీలాల్, బండ్ల శ్రీను, బండ్ల రజిని, ఈసం ప్రసాద్, రసమళ్ళ నరసయ్య, మచ్చ సుధాకర్, పాయం వెంకటేశ్వర్లు, మధు రెడ్డి, నర్సింగ్ లక్ష్మయ్య, నునవత్ బిక్కులాల్, ఎదులపల్లి బాబు, మేకల పోశలు, ఉండేటి దేవరాజు, బల్లం ప్రకాశం, మీసాల నగరత్నం, యనగంటి అర్జున్ రావు, ఊకె రామకృష్ణ, జగదీష్, కోరం మహాలక్ష్మి, భూక్యా ధర్మ, భూక్య అనిల్ , మోకాళ్ల పోషలు, ఈ సం రాజేష్,బుగా రమేష్, నరసింహారావు, కృష్ణాయ,మోహన్, అంజీ,సురేష్, కోటాయ, బిక్షమయ, యాదగిరి,వీరాస్వామి,వార్డు సభ్యుల తదితర నాయకులు పాల్గొన్నారు.







## వైరా బస్టాండ్ లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంల స్వీట్లు పంపిణీ



వైరాసూర్యమేజర్ న్యూస్:౹

వైరా. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం నేడు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల్లో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ పథకాన్ని నేడు ప్రారంభించడం పట్ల టీపీసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరాలో మహిళలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా బస్సులో ప్రయాణించే మహిళలకు కూడా స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. అనంతరం మాట ఇస్తే తప్పనిది కాంగ్రెస్ పార్టీ అని గ్యారంటీ పథకాలు 100 రోజులు అమలు చేస్తామని చెప్పి కేవలం రెండు రోజే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేదలకు 10 లక్షల రూపాయలు పెంచుతూ అన్ని ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయడం మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన గారంటి పథకాలను కూడా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, వెంపటి రంగారావు, డెంటల్ డాక్టర్ దారెల్లి హరిత, దారెల్లి మదన్మోహన్, వైరా మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్. గుడిమల్ల రత్తయ్య, ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, కొరకప్పు శ్రీను, దేవరపల్లి వేణు, ఇంఢ్ల నాగరాజు, ఇంఢ్ల కిరణ్, కట్ల శ్రీకాంత్, ఇంఢ్ల నాగేంద్రబాబు, నంద్రు గోపి, గొల్లమండల సుధాకర్, కోట ప్రభాకర్, ముచ్చారపు శ్రీను, అటుకూరి ప్రభుదాసు, కోట రాజేష్, బండ్ల కృష్ణ, జీవన్, అంబటిపూడి నాగరాజు, పిడియాల భాను తదితరులు మిఠాయిలు పంచి పెట్టిన వారిలో ఉన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

### - ఆనందం వ్యక్తం చేసిన మహిళ ప్రయాణికులు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వియం.బంజర్ ఆర్టీసీ బస్టాండులో ఘనంగా ప్రారంభించారు. ఖమ్మం, సత్తుపల్లి, కొత్త గూడెం, భద్రాచలం, వెళ్లే బస్సులలో మహాలక్ష్మి పథకం మహిళలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే 2 గ్యారంటీ పథకాలను ప్రారంభించి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఆదేశాలతో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వియం బంజర్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, ఈడ కమలాకర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, భుఖ్య పుల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, మహిళలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా “సోనియా గాంధీ” జన్మదిన వేడుకలు



వైరాసూర్యమేజర్ న్యూస్:౹

వైరాలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నందు యూపీఏ మాజీ చైర్మన్, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు. శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జయపాల్, లు పాల్గొని సోనియా జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ. అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, సోనియా గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, శ్రీమతి సోనియా గాంధీ. ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ జన్మదినం వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వరరావు, పణితి సైదులు, నంద్రు నాగరాజు,వెంపటి రంగారావు,సూర్యదేవర శ్రీధర్, సయ్యద్ అన్వర్. గుడిమళ్ల రత్తయ్య,గుత్తికొండ వీరబాబు, తేజావత్ రామకృష్ణ, కర్నాటి హనుమంతరావు, ఐలూరి మోహన్ రెడ్డి, రేచర్ల పుల్లయ్య, రేచర్ల సత్యం, కంభంపాటి సత్యనారాయణ, కొమర్నేని కిరణ్, బొర్రా గోవిందరావు, జాలాది రామకృష్ణ, క ట్ల. శ్రీకాంత్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు లక్ష్మీబాయి, కట్ల సాయికిరణ్, తదితరులు సోనియాగాంధీ వైరాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

వైరా. వైరాలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నందు యూపీఏ మాజీ చైర్మన్, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు. శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జయపాల్, లు పాల్గొని సోనియా జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ గారు అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, సోనియా గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, శ్రీమతి సోనియా గాంధీ గారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ జన్మదినం వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వర రావు, ప ణితి సైదులు, నంద్రు నాగరాజు,వెంపటి రంగారావు, సూర్యదేవర శ్రీధర్,గుడిమళ్ల రత్తయ్య,గుత్తికొండ వీరబాబు, తేజావత్ రామకృష్ణ, కర్నాటి హనుమంతరావు, ఐలూరు మోహన్ రెడ్డి, రేచర్ల పుల్లయ్య, రేచర్ల సత్యం, కంభంపాటి సత్యనారాయణ, కొమర్నేని కిరణ్, బొ ర్ర గోవిందరావు, జాలాద్రి రామకృష్ణ, క ట్ల. శ్రీకాంత్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు లక్ష్మీబాయి, కట్ల సాయికిరణ్, తదితరులు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# సోనియమ్మకి “బర్తడే గిఫ్ట్”

### - విజయం అందించిన తెలంగాణ ప్రజలు
### -విజయోత్సాహల నడుమ సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఖమ్మంజిల్లా నుండి ముగ్గురుకి మంత్రి పదవులు దక్కడంతో రెట్టించిన ఉత్సాహంతో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 78వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద కేకుని కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణగా డిసెంబర్ 9 2014 సంవత్సరంలో సోనియా గాంధీ ప్రకటించిందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు బర్తడే గిఫ్ట్ అందించారని పలువురు కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా నుండి ఉప ముఖ్యమంత్రిగా బట్టి విక్రమార్క, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ పెనుబల్లి మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, తాళ్లూరి రవి,వంగా దామోదర్, బొర్రా కోటేశ్వరావు, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, వంగా విజయ కుమారి, షేక్ కరీముల్లా, కోమటి కృష్ణారావు, అలుగోసు చిన్న స్వామి, ఈడ కమలాకర్ రావు, షేక్ బాషా, చిలుకబోతుల చెన్నారావు, గోపిశెట్టి నరసింహారావు, గోదా చెన్నారావు, పొట్రూ వెంకటేశ్వరరావు,బల్లి కాసులు, గోగినేని రమేష్, వంగా వెంకటేశ్వరరావు, అనుమోలు సాంబశివరావు, షేక్ అబ్బాస్, మల్లెల రాజా, బానోతు కృష్ణ, రాజబాబు, భూక్య పుల్లయ్య, వేముల నరసింహారావు, హరి, పంది వెంకటేశ్వరరావు, గొంతు మాధవ, పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం సూర్యమేజర్ న్యూస్:-

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో యూపీఏ మాజీ చైర్మన్, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముం దుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం టెస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చాని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బందారు నరసింహారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, అనుములు కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు,డాన్,ఇస్మాయిల్, యన్నం పిచ్చిరెడ్డి, శీలం ఉమామహేశ్వరి,వెంకట్ నారాయణ,రాజీవ్ గాంధీ,బోస్, జాన్ బాషా, రత్నాల్ రెడ్డి,జంగా ప్రసాద్ రెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, బాబురావు ఆటో శీను దేవరకొండ శీను, పురుషోత్తం పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ప్రారంభం..మహిళలకు ఉచిత ప్రయాణం




ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ ):
మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులలోమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శనివారం నాడు నాయకులు ఘనంగా ప్రారంభించారు.దీంతో ఆర్టీసీ బస్సుల్లో తమకు ఉచిత ప్రయాణం కల్పించి నందుకు మహిళలు కాంగ్రెస్ ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఉచిత ప్రయాణం పథకంతో బస్టాండ్ లు , బస్ స్టాపులు మహిళలతో సందడిగా వాతా వరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏన్కూరు లో మహిళలకు స్వీట్లు పంచి పెట్టారు. కండక్టర్లు మహిళలకు జీరో టికెట్టు ఇస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి గుర్తింపు కార్డు లేపోయినా అనుమతిస్తున్నారు. మరికొన్ని రోజుల తర్వాత ఐడి కార్డు చూపించాల్సి ఉంటుంది. ఏన్కూరు లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏన్కూరు వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాద రావు, మేడ ధర్మారావు, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, మాదినేని లెనిన్, వర్ధ బోయిన శీను, వీరు నాయక్, గిద్ద గిరి సత్యనారాయణ, పఠాన్ మజీద్ ఖాన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు గుర్తింపు ఇచ్చిన రేవంత్ రెడ్డి ని కలుస్తాం

## -రజినీ కి ఉద్యోగం ఇచ్చి... మా ఆరాధ్యదైవంగా నిలిచిన రేవంత్ రెడ్డి

## -టిడి. జేఏసీ గౌరవ సలహదారుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
తెలంగాణ ప్రభుత్వం తొలి రోజే తమకు సరైన గుర్తింపు కల్పించిన సీఎం రేవంత్రెడ్డి మా ఆరాధ్య దైవం గా నిలిచారని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ గౌరవ సలహదారులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కార్యక్రమం ను నిర్వహించారు. సీఎం తొలి సంతకం దివ్యాంగులు రజనీ కి ఉద్యోగం అందించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటం కు పాలాభిషేకం ను నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొట్ట మొదటి ఉద్యోగం దివ్యాంగురాలికి అందించి యావత్ దివ్యాంగులకు దైవం గా స్థానం సాధించారని అన్నారు. వచ్చే నెల లో 50 మంది తో కలిసి సీఎం ను హైదరాబాదులో లో కలిసి తమ గోడు ను వివరించనున్నటు తెలిపారు.

# మంగాపురం తండాలో రెప్పపాటులో తప్పిన ప్రమాదం...!

## -కుప్పకూలిన పై కప్పు...ఉలిక్కిపడ్డ బాధిత మహిళ





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ఇటీవల ఎడతెరిపి లేని వర్షం కారణంగా... ఇటీవల ఇల్లు కూలీ భార్యభర్తలు మృతి చెందిన ఘటన విధితమే. తాజాగా మరో ఘటన రెప్పపాటు లో పెను ప్రమాదం తప్పింది. నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా కు చెందిన భూక్యా కాంతి అనే మహిళకు ప్రమాదం తప్పింది.రాత్రి ఇంట్లో నిద్రిస్తుండుగా ఒక్క సారిగా ఇంటి పైకప్పు కుప్ప కూలింది. ఇటీవల కురిసిన వర్షం వలన తడిసిపోయి, ఇళు శిధిలావస్థకు చేరింది. ఇళ్లు పెంకుటిల్లు కావటంతో శనివారం రాత్రి ఆమె నిద్రిస్తుండుగా అర్ధరాత్రి ఇంటి వాసాలు.పెంకులతో కుప్ప కూలింది.రెప్పపాటు లో ప్రమాదం తప్పి అమె పక్కనే పడటంతో ఉలిక్కిపడి బయటకు పరుగులు తీసింది. స్థానికులు గమనించి ఘటనా స్థలం కు చేరుకుని ప్రమాదం తెలుసుకుని ఆందోళన చెందారు.వెంటనే ఆమె ను వేరే బందువుల ఇంటికి పంపించారు. శిధ్య వ్యవస్థలో ఉన్న ఇంటిని తొలగించి నూతన గృహమును మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా దుర్గా మల్లేశ్వర స్వామికి అన్నాభిషేకం



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:-
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శని వారం అన్నాభిషేకం ఆలయ అర్చకులు కాశవఝుల నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా దంపతులు చే కుంకుమ పూజ నిర్వహించి అనం తరం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టెస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, రాజులు దేరపాడు సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు,యన్నం పిచ్చిరెడ్డి, అంకమ్మ తల్లి ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కోనా సత్యనారాయణ గుప్తా, అవులూరి రాజశేఖర్ రెడ్డి, పాలకేంద్రం సత్యనారాయణ, తల్లపురెడ్డి రామిరెడ్డి, మాజీ కృష్ణారెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, శాగం లక్ష్మి కుమార్ రెడ్డి,శీలంనాగిరెడ్డి, బాణాలశ్రీనివాసరావు,వేమిరెడ్డి సత్యనా రాయణ రెడ్డి,గ్రామ పెద్దలు, అర్చకులు కాశావఝుల చంద్రశేఖర్, ప్రవీణ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఐ. ఎన్ టియు.సి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )
ఖమ్మం జిల్లా ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ తరపున సోనియా గాంధీ పుట్టినరోజు వేడు కలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. జంగిపల్లి ప్రసాద్ బొల్లిని నాగరాజ్ యాదవ్ బొడ్డు సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కమర్తవు మురళి ముక్తార్ పాల్గొన్నారు.సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఖమ్మం పట్టణ కార్యదర్శి విప్లవ ఆటో కార్మికులు ప్రవీణ్ ఉపేందర్ నరసింహారావు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రియతమ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరపున మన ప్రియతమ నేత తుమ్మల నాగేశ్వరావు తరపునఆటో యూనియన్ తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి తుమ్మల నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.నూతనంగా మంత్రి పదవులు స్వీకరించిన మంత్రుల కు శుభాకాంక్షలు తెలిపారు.

# పాటిమీదిగుంపులో కాంగ్రెస్ నాయకుడు బిచ్చా మృతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి డిశంబర్ 9) మండలంలోని పాటిమీదిగుంపుకు గ్రామాని చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా బిచ్చానాయక్(68) శని వారం మృతి చెందాడు .కొంత కాలంగా వృద్దాప్య సమస్యలతో బాధపడు తున్న ఆయన మృతి చెందాడు. మృతదేహంపై కాంగ్రెస్ నాయకులు పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బాలకృష్ణ, భూక్యా వెంకన్న, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి**




మధిర :సూర్య (మేజర్ న్యూస్)

మహిళా సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కాంగ్రెస్ మేనిఫెస్టిలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ప్రాధాన్యిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి అన్నారు. శనివారం "సూర్య"ప్రతినిధితో మాట్లాడుతూ...స్వతంత్ర భారతదేశంలో మహిళల సాధికారత గురించి ఆలోచించిన మొట్టమొదటి నాయకుడు రాజీవ్‌గాంధి అని,పంచాయతీలు, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ కల్పిస్తూ 1989లో రాజీవ్ గాంధీ మొదటిసారి బిల్లులను ప్రవేశ పెట్టారన్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు1993లో ఆ బిల్లులకు కొన్ని సవరణలు చేసి మరోసారి సభలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేసి చట్టంగా మార్చారన్నారు. ఆ తర్వాత పార్లమెంట్, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్? కల్పించే బిల్లును హెచ్‌డీ దేవెగౌడ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం1996లో ప్రవేశపెట్టిందని తర్వాత మహిళల రిజర్వేషన్?లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఏకాభిప్రాయం కుదరక బిల్లు ముందుకు పోలేదన్నారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, సంకీర్ణ ప్రభుత్వ ఎజెండాలో ఈ బిల్లును చేర్చారు. అసెంబ్లీలు, లోక్‌సభల్లో మహిళలకు మూడొంతుల రిజర్వేషన్ల చట్టం తీసుకొచ్చేందుకు యూపీఏ ప్రభుత్వం ప్రయత్నించింది. అప్పుడూ కుదరలేదు. 108వ రాజ్యాంగ సవరణ బిల్లును 2008లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టారు. ఇది 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ లోక్‌సభలో ఆమోదం పొందలేకపోయింది. ఇలా చరిత్రను పరిశీలిస్తే.. కాంగ్రెస్‌పార్టీ మహిళా రిజర్వేషన్‌కోసం చేసిన కృషి అర్థమవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్? బిల్లును పార్టీలు వేటికవే.. తాము గొప్పత నంగా క్లెయిమ్ చేసుకుంటు న్నాయి. అందులో తప్పు ఉందని నేను అనుకోవడం లేదు కానీ.. మహిళల సాధికారత గురించి మొట్టమొదట ఆలోచించింది మాత్రం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే.. కాబట్టి ఆ పేటెంట్ ఎప్పుడూ హస్తం పార్టీదే. రాజీవ్ గాంధీ చొరవతో స్థానిక సంస్థల్లో మహిళలకు వచ్చిన అవకాశంతో.. ఈరోజు దేశవ్యాప్తంగా సుమారు15 లక్షల మంది మహిళలు స్థానిక ఎన్నికల్లో నేతలుగా ఎదిగారు. మహిళా రిజర్వేషన్?వచ్చినా.. మహిళలు సీట్లలో మాత్రమే ఉంటారు.. రాజకీయం అంతా వారి భర్తలే నడిపిస్తారనే సందేహం వ్యక్తమవుతున్న మాట వాస్తవం. కానీ ఒకప్పుడు ఉన్న పరిస్థితి ఇప్పుడు లేదు. క్రమంగా సమాజంలో మార్పు వస్తున్నది. మహిళలు కూడా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ.. నాయకులుగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నీడలో నా లాంటి ఎందరో మహిళలు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. రేపటి రోజు చట్టం వచ్చి వారికి అవకాశాలు పెరిగితే మరింత మంది మహిళలు విధానపర నిర్ణయాల్లో భాగస్వాము లవుతారు. సహజంగా సమర్థ ఆర్థిక నిర్వహణతో, కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ.. కుటుంబ భవిష్యత్ గురించి ఆలోచించే మహిళలు.. అధికారంలో ఉంటే తప్పకుండా సమాజానికి, జాతికి మేలు జరుగుతుంది. ప్రగతిశీల సమసమాజం నిర్మితమవుతుందన్నారు

## ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జీళ్ళచెరువు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెంద్ర అంజయ్య పర్యవేక్షణలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు , మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సోనియాగాంధీకి అభినందనలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 148మెట్లకు మొట్టుకో కొబ్బరికాయ చొప్పున కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకంటే ముందుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకు, పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలిచినందుకు, మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రత్యేకంగా పూజలు చేశారు. అర్చకులు, చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు.

## వ్యాపార వేత్త లగడపాటి నాగేశ్వరరావు మృతి



**సూర్య వైరా టౌన్(డిసెంబర్09):-**

వైరా పట్టణానికి చెందిన వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా ఆయిల్ మిల్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లగడపాటి నాగేశ్వరరావు క్యాన్సర్,కిడ్నీ సంబంధ వ్యాధితో బాధ పడుతూ శుక్ర వారం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన స్వాతంత్ర్య సమర యోధులు లగడ పాటి లక్ష్మీ నర్సయ్య పెద్ద కుమారుడు. రాజకీయాలు ఏవైనా అమర జీవి బోడేపూడి వెంకటేశ్వరరావు కు అత్యంత సన్నిహితుడుగా ఉండేవారు. ఆయన మరణం పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపారు. శనివారం ఉదయం వైరా హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కారేపల్లిలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుక



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి డిశంబర్9)లో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకను కారేపల్లి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కారేపల్లి, విశ్వనాధపల్లి, భాగ్యనగర్ తండా, పోలంపల్లి గ్రామాల్లో నిర్వహించారు. సోనియా చిత్రపటాన్ని ఉంచి పటం ముందు కేక్ కట్ చేశారు.మిఠాయిలు పంపిణి చేసి సంబురాన్ని జరిపారు. ఈసందర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ మాట్లాడుతూ సోనియా త్యాగశీలి అని ప్రధానిగా అవకాశం వచ్చినా తృజించారన్నారు.నిస్వార్ధంగా ప్రజా సేవకు అంకితమైన సోనియా నిండు నూరేళ్ల ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెలనాగేశ్వరరావు,సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గుగులోత్ భీముడు, దారావత్ భద్రునాయక్,పోలగాని శ్రీనివాస్,తోటకూరి రాంబాబు, వాంకుడోత్ గోపాల్,దమ్మాలపాటి రాంబాబు, మొగిలిచర్ల మల్లికార్జున్, సంగు నాగయ్య,తొగరు శ్రీను,పురం గోవర్ధన్,సోందు,గురుప్రసాద్,మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

**-మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు**




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఏర్పాటుచేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల యంపిపి వజ్రా రమ్య,పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,నెల్లూరి భద్రయ్య,ఎ బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ,యంపీటిసి దోసపాటి కల్పన,చెరువు స్వర్ణ,మామిడి వెంకన్న,కుక్కల హనుమంతరావు, యడవల్లి సైదులు,ఈవూరి శ్రీనివాసరెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, దోసపాటి శేఖర్,గూడవల్లి బ్రహ్మం,సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, సూరేపల్లి రవి,మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,పగిడికత్తుల సుదర్శన్,కడియాల నరేష్,లంజపల్లి వీరబాబు,గట్టిగుండ్ల విజయ్,మైసా జగదీష్,గట్టిగుండ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సొసైటీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర జలవనరుల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్.ఉత్తమ కుమార్ రెడ్డి ని శనివారం హైద్రాబాద్లోని తన చాంబర్ లో నేలకొండపల్లి నాయకులు,మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కలిసి పుష్పగుచ్ఛం ను అందించారు. మండలం లోని సాగునీటి తదితర అంశాల ను మంత్రి కి వివరించారు.జలవనరుల శాఖ తరపురన మండలం కు అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అనంతరం కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విహార యాత్రలో చిన్నారుల సందడి

### – ఆట,పాటలతో చిందేసిన చిన్నారులు





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

విహోత యాత్రలో చిన్నారులు సందడి చేశారు.ఆట,పాటలతో చిందేసిన చిన్నారులు జాలీ, జాలీగా విహారయాత్రలో మైమ రచి పోయారు. పట్టణంలోని టాలెంట్ స్కూల్ విద్యార్థులు వన సమారాదనలో బాగంగా శనివారం చెరుకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న సత్తెమ్మ తల్లి గుడికి చేరుకున్నారు. చిన్నారులు,ఉపాద్యాయులు ఉదయం నుంచి ఆటపాటలతో సందడి చేశారు.రోజు పుస్తకాలతో కుస్తీ పడుతూ ఉండే చిన్నారులకు ఆహ్లాధకరమైన వాతావరణంలో ఆటలాడటంతో ఫుల్ కుషీ ఫీల్ అయ్యారు. చల్లని చెట్ల మధ్య రోజంతా సేదతీరుతూ, ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలు, గేయాలు ఆలపిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి అరుణ,ప్రిన్స్ పాల్ పులి శ్రీనివాసరావు,ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అమ్మ ఎమ్మెల్యేగా స్టెతస్కోప్ నుంచి అధ్యక్షా వైపు

### –రోగుల నాడి వదిలి... ఓటరు నాడి పట్టిన రాగమయి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**





చీకట్లు కమ్ముకున్న ఒక లోయ. వందల డేగల గీంకారాలు ఒకవైపు,నక్కల ఊళలు మరోవైపు.దూరం నుంచి ఒక జ్వాల.ఆ జ్వాల తగ్గి పెరుగుతూ ఉంటుంది.అర్థం కాని ఆ సమయంలో ఒక మాంత్రిక సామ్రాట్ ప్రత్యక్షమవుతాడు.ఆగ్రహావేశాలతో ఏదో మంత్రాలు ఉచ్చరిస్తాడు.అప్పుడు ఆజ్వాల ద్వారం లా తెర్చుకుంటుంది.ఇదంతా ఒక్క నిమిషంలో జరిగిపోతుంది.ఇదంతా రుద్ర దండం అనే జానపద నవలలోని ఒక సన్నివేశం.కానీ ఇదే సన్నివేశానికి ఇంచుమించు దగ్గరగా సత్తుపల్లి నియోజకవర్గం లోని మట్టా కుటుంబంలో చోటు చేసుకుంది.అతి స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే పదవికి దూరమైన భర్త కల ఒకవైపు.వేగుల రాజకీయం మరోవైపు.అలక బూనిన అండగా ఉన్న నేత,ఆర్థిక లోటుతోపాటు మెజార్టీగా ఉన్న సామాజిక వర్గంతో పోటీ.ఇవన్నీ ఒక ఎత్తు అయితే అభివృద్దే తన బలంగా,అందరిలో ఒకడిగా మెలుగుతూ హ్యాట్రిక్ సాధించి నాలుగోసారి రంగంలో దిగిన సండ్రతో ఢీ మరో వైపు.ఎన్నో అడ్డంకులు సృష్టించిన తులాభారం ఆగకుండా జరిపించిన సత్యభామణి, ఆడది అబల కాదు సభల అని నిరూపిస్తూ కరుడుగట్టిన రజాకారులను తరిమికొట్టిన చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని.. జీవితంలో వెలుగులు పూయాలంటే ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని,ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురయినా ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకుంది.ధైర్యం అనే ఆయుధంతో,ప్రజలే తన సైన్యంగా ముందుకు సాగుతూ లక్షచేదనలో తారాజువ్వలా దూసుకెళ్లి విజయం సాధించి,ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది మన ఎమ్మెల్యే డాక్టర్ రాఘవయి.వైద్యరాలుగా రోగుల నాడి పట్టి జబ్బులను గుర్తించి నయం చేసిన డాక్టర్ అమ్మ నేడు ఓటర్ నాడి పట్టి ప్రజాక్షేత్రంలో గెలిచి అధ్యక్షా అనే పిలుపుతో శాసనసభలో అడుగుపెట్టింది.1997 లో విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి,2009లో కర్నూలు మెడికల్ కాలేజీ నుండి క్షయ మరియు ఛాతి వ్యాధులలో డిటిసిడి డిప్లమా చేసింది.2014 లో ఎన్నికలలో పోటీ చేసేందుకు సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న రాగమయి ఉద్యోగానికి రాజీనామా చేసి,తన భర్త దయానందుకు తోడుగా నిలిచింది.2023లో కాంగ్రెస్ పార్టీలో చేరి సమీప ప్రత్యర్థి సండ్ర పై 19,440 ఓట్ల మెజార్టీతో రాఘమయి విజయం సాధించింది.సత్తుపల్లి నియోజకవర్గంలోనే తొలి మహిళా ఎమ్మెల్యేగా ఎన్నిక అయి చరిత్ర సృష్టించడమే కాకుండా,ఉమ్మడి జిల్లాలోని ఏకైక మహిళా ఎమ్మెల్యే రాగమయి కావటం మరో విశేషం.1952–2018 వరకు నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగ్గా ఏనాడు మహిళలకు అవకాశం దక్కలేదు.మొదటిసారిగా ఆ అవకాశం ఆరు నెలల ముందు చేజెక్కించుకున్న రాగమయి మాత్రం తొలి ప్రయత్నంలోనే హ్యాట్రిక్ ఎమ్మెల్యే,బారాస అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య పై భారీ మెజార్టీతో విజయం సాధించింది.వైద్యురాలిగా సత్తుపల్లి ప్రజలకు సుపరిచితురాలుగా మారటమే కాకుండా,ఆశ స్వచ్ఛంద సంస్థతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆమెకు కలిసి వచ్చింది.వీటితోడు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి అండదండలతో పాటు,జనం మార్పు కోరుకోవడం,మట్టా కుటుంబం పై ప్రజలకున్న సానుభూతి ఆమె విజయానికి సోపానాలయ్యాయి.

## మహిళా సాధికారతకు తొలి అడుగు "మహాలక్ష్మి పథకం"







**ఖమ్మం,(సూర్య బ్యూరో)**

మహిళా సాధికారత కు తొలి అడుగుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ స్థానిక నూతన బస్ స్టేషన్ లో టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, మహిళలు ఇంటికి పరిమితం కాకుండా బయటకు వచ్చి, సామాజికంగా, ఆర్థికంగా క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రయాణానికి మెజారిటీ ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు, మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గనున్నట్లు ఆయన అన్నారు. ప్రస్తుతమున్న లెక్కల ప్రతిరోజూ 40 నుండి 50 వేల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నట్లు, మహాలక్ష్మి పథకంతో ఈ సంఖ్య పెరుగుతుందన్నారు. చిన్న పాప నుండి పెద్దవాళ్ళ దాకా, వయసుతో సంబంధం లేకుండా మహిళలందరికి, ట్రాన్సజెండర్లకు ఈ పథకం వర్తిస్తుం దన్నారు. రాష్ట్ర పరిధిలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకం పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులకు వర్తిస్తుందని, జిల్లాలో ఈ రకమైన సర్వీసులకు 371 బస్సులు ఉన్నాయని ఆయన తెలిపారు. బస్సుల ఛార్జీలతో దూరం వెల్లి చదవలేక అమ్మాయిలు చదువు మానివేసే వారని ఆయన అన్నారు. పురుషులతో సమానంగా మహి ళలు ఎదగాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహ లక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్య పథకం పేద ప్రజలకు వరం లాంటివి

### –జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య బ్యూరో)**





రాజీవ్ ఆరోగ్య పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ. 10 లక్షలు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంచే రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళల సాధికారత కు తొలి అడుగుగా మహాలక్ష్మి పథకం ప్రారంభించినట్లు ఆయన అన్నారు. చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1672 రకాల రోగాలకు ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుండి రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 1383 సర్జరీలు, 289 మెడికల్ రుగ్మతలు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం దేశంలో హెల్త్ ఇన్సూరెన్స్ కు ఆదర్శంగా నిలిచిందన్నారు. వైద్యం ఏ ప్రభుత్వానికి అయిన ప్రాధాన్య బాధ్యత అని ఆయన తెలిపారు. ఈ పథకంతో పేద ప్రజలకు లబ్ది తోపాటు, ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అవుతాయన్నారు. వైద్యులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందుతాయని, ఆరోగ్య సేవలు మెరుగవుతాయని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ తో సదుపాయాలు, ఆసుపత్రుల ఆధునికీకరణ కు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ మాధవరావు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.